నేటి దినపత్రిక
సూర్య
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,11 ఏప్రిల్ 2024



# ఏజెన్సీలో కొత్తపల్లి గీత, మిరియాల శిరీష దేవి రోడ్ షో



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు కొత్తపల్లి గీత, మిరియాల శిరీష దేవి బుధవారం రోడ్ షో నిర్వహించారు. రంపచోడవరం మండలం ఫోక్సుపేట గ్రామం నుంచి ర్యాలీ ప్రారంభించారు. అరకు పార్లమెంటు ఎంపీ బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి రోడ్ షోలో పాల్గొన్నారు. సీతపల్లి గడి బాపనమ్మ అమ్మవారి తల్లి ఆలయం వద్ద శాస్త్రీయంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం బాపనమ్మ తల్లి ఆశీస్సులతో మొదలైన రోడ్‌షో రంపచోడవరం అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ,పాతదేవి గుడిసెంటర్ వరకు రోడ్‌షో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వారు పలు గ్రామాల్లో మాట్లాడారు. అనంతరం గంగవరం వేటమామిడి జంక్షన్, అడ్డతీగల వరకు రోడ్‌షో కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది తరలి వచ్చి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమన్వయం..లోప భుయిష్టం.!



**ప్రజాగళం సభ నిర్వహణలో సన్నద్ధత లేమి..**
**చంద్రబాబు సభ గతంలోనూ అంతంతమాత్రం..**
**నేటి చంద్రబాబు,పవన్‌సభ సక్సెస్‌పై నీలినీడలు..?**

**అమలాపురం,సూర్యప్రతినిధి:**ఏది ఏమైనా అధికార పార్టీని గద్దెదింపడమేలక్ష్యంగాటీడీపీ,జనసేన,బీజేపీకూటమి ప్రయత్నాలు సాగుతుండగా క్షేత్రస్థాయిలో మాత్రం నీరుగారుతున్నాయా.. ? పై స్థాయిలో ఉన్న సమన్వయం నియోజకవర్గ స్థాయిలో పూర్తి లోప భుయిష్టంగా మారిందా..?ప్రజాగళంపేరుతో అమలాపురం నియోజకవర్గం కేంద్రంగా నిర్వహించనున్న సభ ఎంతవరకు సక్సెస్ అవుతుందన్నఅనుమానాలుమాత్రంవ్యక్తం అవుతున్నాయి.. దీనికి ప్రధాన కారణం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకత్వం ఎవరికివారు యమునాతీరే అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరును పరిశీలించిన వారు పెదవి విరిచే పరిస్థితి కనిపిస్తోంది.. టిక్కెట్టు దక్కించుకున్న టీడీపీ నాయకత్వం పెద్దన్న పాత్రపోషించి ఇరు పార్టీలను, క్యాడర్‌ను సమన్వయం చేసుకోవాల్సి ఉండగా ఆదిశగా కేవలంఒక్కఅడుగు పడలేదన్నది నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తోన్న టాక్..

**గతంలోనూ ఇదే జరిగిందా..**ఆరు నెలల క్రితం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అమలాపురం గడియారస్తంభం సెంటర్ కేంద్రంగా పాల్గన్న సభ పూర్తి పేలవంగా సాగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి..ఆసమయంలోసభలోజనాలుపలుచగా కనిపించ డంతో స్వయంగా ఆయనే ఇంచార్జ్ ఆనందరావుపై ఆగ్రహాన్ని వ్యక్తంచేశారన్న టాక్ ఆపార్టీలోనుంచే వినిపించింది.. అయితే అంతకు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గన్న సభ ఇక్కడ విజయవంతం అయ్యింది.. ఆరోజు పవన్ కల్యాణ్ సభకు ప్రజలుపోటెత్తారు..తాజాగాఇప్పుడుకూటమితరపున చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌తోపాటుపురంధరేశ్వరికూడా పాల్గనే అవకాశంఉన్న ఈ సభ ఏస్థాయిలో ప్రజలు తరలిరానున్నారో వేయిచూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.. కానీ సభ విజయవంతం అయ్యేందుకు ముందస్తు ప్రణాళిక పూర్తిగా లోపించిందన్న టాక్ వినిపిస్తోంది..

**ఎలాగూ సక్సెస్ అవుతుందన్న ధీమాతోనేనా..**గురువారం సాయంత్రం అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లో జరగనున్న సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పాల్గననున్నారు. అయితే ఇద్దరు అగ్రనాయకులు హాజరుకానున్న ఈసభకు జనాలు ఎలాగూ తరలివచ్చే అవకాశం ఉందన్న దీమాలో స్థానిక నాయకత్వం ఉందన్న మాటలు వినిపిస్తున్నాయి.జనసేనాని పవన్ కల్యాణ్ వస్తుండడంతోజనసైనికులు,ఆయన అభిమాను లు, మహిళలు పోటెత్తే అవకాశం ఉంది.. ఈ ధీమాతోనే టీడీపీ నాయకులు పూర్తి కాన్ఫిడెంట్‌గా ఉన్నారా.. అందుకే సన్నద్ధత కోసం తీవ్ర ప్రయత్నాలు చేయడం లేదా అన్నమాటకు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించినవారంతాఔననేసమాధానం చెబుతున్నారు. కూటమి అమలాపురం అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు కానీ,పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్‌మాధూర్ కానీ పూర్తిస్థాయిలో సన్నద్ధత సమావేశాలు ఏర్పాటు చేసిన దాఖలాలు కనిపించలేదు. మీడియా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు పిలుపునిచ్చినసందర్భం మచ్చుకైనా కనిపించలేదు.. ఈ పరిస్థితి ఈ ఒక్క సభ విషయంలోనే ఇలా ఉంటే ముందు ముందు ఇంకా ఎన్నో సభలు, భారీ ప్రచార కార్యక్రమాలు జిల్లా కేంద్రమైన అమలాపురంలో జరిగే అవకాశం ఉంది.. కానీ ఇక్కడి నిస్తేజం మాత్రం కూటమిలో భాగస్వామ్యం పొందిన పార్టీల క్యాడర్‌లోనే కాదుటీడీపీలోనూపూర్తినీరసాన్ని తీసుకువ స్తోందన్నఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇదే కొనసాగితే ప్రత్యర్థి పార్టీకు సానుకూలత తీసుకువచ్చినా ఏమాత్రం ఆశ్చర్యపోనక్క ర్లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి..

## గొల్లప్రోలులో వైయస్సార్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కాకినాడ ఎంపీ వంగా గీత



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణం మెయిన్ రోడ్‌లో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి విమలా బాబ్జి, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు ఆధ్వర్యంలో బుధవారం కార్యకర్తల సమక్షంలో కాకినాడ ఎంపీ వంగా గీత పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత మాట్లాడుతూ పేదలకు సంక్షేమం అభివృద్ధి కావాలంటే మనం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలి, మన ఓటు ఫ్యాన్ గుర్తుపై ముద్రించాలి అని కార్యకర్తలకు, ప్రజలకు పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత పిలుపునిచ్చారు. రాజకీయాలలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరు. కానీ పిఠాపురం నియోజకవర్గ ప్రజలు వైయస్సార్ పార్టీకి శాశ్వత మిత్రులే అన్నారు. మండలాల నియోజకవర్గ పరిధి నాయకులు జ్యోతుల బీముడు గండేటి రాము ఇలాంటి పెద్దలు బూత్ కమిటీ కన్వీనర్లతోటి పార్టీ కార్యకర్తలతోటి వార్డు కౌన్సిలర్లు పార్టీ అభిమానులు పిఠాపురం నియోజకవర్గం వైసీపీ క్యాడర్ కాకినాడ ఎంపీ అభ్యర్థి సునీల్ విజయానికి అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నా విజయానికి సహకరించాలని మనసు పూర్తిగా వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎంపీ గీత కోరడమైనది.ఈ కార్యక్రమంలో పలువురు కాపు నాయకులు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం కాపులు వంగా గీత వెంటే ఉన్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ కి కాపులు ఓట్లు కావాలి కాపులు పడే ఇబ్బందులు పవన్ కళ్యాణ్‌కి కనిపించవని గొల్లప్రోలు శివాలయం చైర్మన్ మొగలి అప్పన్న పవన్ కళ్యాణ్‌పై ఘాటైన విమర్శలు సంధించారు. కాపుల వెంట ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల నాయకులు వైయస్సార్ పార్టీ కి మద్దతు ప్రకటించారు.

## బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పదవికి పేరుబాబు రాజీనామా



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గంలో బ్రాహ్మణ సామాజికవర్గం నుండి పెద్ద షాక్ తగిలింది. వైసిపి సీనియర్ నాయకులు, ఏపి బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ దివవహి పేర్రాజు (పేరుబాబు) ఆయన పదవికి, పార్టీ సభ్యత్వానికిరాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ఆమలు చేయకపోవడం, కార్పోరేషన్ ద్వారా నిధులు పేద బ్రాహ్మణులకు అందకపోవడం వల్ల తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల పేద బ్రాహ్మణులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ద్వారా 13 స్కీమ్‌లు అమలయ్యేవన్నారు. ఈ స్కీమ్‌లన్నీ యధావిధిగా అమలు చేస్తామని వైసిపి ప్రభుత్వం హామి ఇచ్చి మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన 13 స్కీమ్‌లలో కేవలం గరుడ పథకం ఒక్కటే అమలవుతోందని, అది కూడా సకాలంలో ఇవ్వడంలేదన్నారు.ఆయనతదుపరిప్రణాళికత్వరలో చెబుతానన్నారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి వాలంటీర్లు పాల్గొంటే చర్యలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:**పెద్దాపురం నియోజక వర్గంపరిధిలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వాలంట ీర్లు పాల్గొంటే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకుంటా మని పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే. సీతారా మారావు తెలిపారు. నియోజక వర్గంలోచాలా చోట్లరాజకీయ పార్టీలప్రచారంలోనూ, ర్యాలీలో వాలంటీర్లు పాల్గొంటున్నారని సమాచారం వస్తున్న నేపథ్యంలో చర్యలుతీసుకుంటామనిఆర్వో సీతారామరావు హెచ్చరించారు.

## ఎన్నికల ప్రక్రియ మార్గదర్శకాలపైప్రత్యేక దృష్టిపెట్టి, పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్:** మండల స్థాయి అధికారులు ఎన్నికల ప్రక్రియ మార్గదర్శకా లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవగాహన పెంపొందించు కోవాలనిజిల్లాకలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ జె.నివాస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల సిబ్బందికి నియోజకవర్గంవారీగా నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు, ఎంసీసీ కేసుల నమోదుబీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీల సంఖ్య పెంపు, కొత్త పనులు గుర్తింపు, ప్రతిపాదనలు,అమృత్ సరోవర్ పనుల పురోగతి, తాగు నీరు సరఫరా, పరీక్షలు వివరాలు నమోదు, జల్ జీవన్ మిషన్ పనులువంటిఅంశాలపైజిల్లాకలెక్టర్ జె.నివాస్.. జిల్లాస్థాయివివిధ శాఖల అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు,ఎంపీడీవో,ఏపీవో,ఆర్డబ్ల్యూఎస్ఇంజనీరింగ్ అధికారుల తోఈ సందర్భంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి జరిగే నియోజకవర్గ స్థాయి శిక్షణ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. మండలస్థాయి అధికారులు ఎన్నికల మార్గదర్శకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవగాహన పెంపొందించు కోవాలన్నారు.ప్రధానంగా ఫారం పాండ్, అమృత్ సర్వోవర్, రూఫ్ వాటర్ హార్వే స్టింగ్ స్ట్రక్చర్ వంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఎక్కడా తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. క్రమంగా మంచినీరు ట్యాంకులకుక్లోరినేషన్‌ప్రక్రియచేయించాలన్నారు.తాగునీటి నమూనా లుసేకరించి,ప్రతివారంపరీక్షలు నిర్వహించాలన్నారు. వాటి వివరా లు ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులలో భాగంగా పూర్తైన ఆరు పనులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని వెంటనే వీటిని వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి,హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఆర్డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు,ఇతరఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సొమ్మును దోచుకున్న దోపిడీ పార్టీని ఇంటికి సాగనంపుదాం - కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పేదల సంపదను దోచుకున్న దోపిడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి సంపద సృష్టించి ఆంధ్రప్రదేశ్ని అభివృద్ధి పదంలో నడిపించే చంద్రన్న ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమడి కొండబాబు బుధవారం స్థానిక 30వ డివిజన్ నందు మెయిన్ రోడ్డు, గోల్డ్ మార్కెట్ సెంటర్, మసీద్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో పన్నులు, అధిక ధరలతో పేదల రక్తం జలగల్లా పీల్చి వైసిపి ప్రభుత్వం దోచుకున్నారని, వైసిపి పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని, రాష్ట్ర పరిస్థితుల దృశ్యా సంపదను సృష్టించే తెలుగుదేశం, జనసేన, భాజపా ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆస్తులను, ప్రజాధనాన్ని, పాటు పకృతి వనరులను కూడా అధికార పార్టీ నాయకులు దోచుకున్నారని, సొంత ప్రయోజనాల కోసం అక్రమ సంపాదన కోసం తప్ప నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన దాఖలాలు లేవని, వైసిపి దోపిడీ రాజ్యాన్ని అరికట్టి ప్రజల సొమ్మును కాపాడాలంటే వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో చంద్రన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని వ్యాపారస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో నగరఅధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చుశేఖర్, అమన్ జైన్, దంగేటి సతీష్, గ్రంధి దిలీప్, అద్దేపల్లి గంగరాజు, పాబోలు పున్నయ్య, వంకాయల కృష్ణ, మాదంశెట్టి నరేష్, సుబ్రహ్మణ్యం, ఆనంద్, నారాయణ, ప్రగళ్లపాటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ఘనంగా హోమియోపతి దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక సర్పవరం జంక్షన్‌లో ఉన్న తేజ హోమియో ఆసుపత్రిలోని హోమియో వైద్యులు డా. ఐ.రామ్మోహన్ రావుని కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ హోమియోపతి దినోత్సవం సంధర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎసిడి హెచ్ కన్వీనర్ డా.అడ్డాల మాట్లాడుతూ ప్రపంచ హోమియోపతి దినోత్సవం 2024 యొక్క థీమ్ "పరిశోధనను బలోపేతం చేయడం, నైపుణ్యాన్ని పెంచడం" అని తెలిపారు. హోమియోపతి ఔషధం ఖనిజాలు మరియు మొక్కలు వంటి సహజ పదార్థాలతో రూపొందించబడింది అని, ప్రపంచ హోమియోపతి దినోత్సవం యొక్క ప్రాముఖ్యత హోమియోపతి భారతదేశంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే వైద్య విధానాలలో ఒకటి అని, ప్రపంచంలోని అతిపెద్ద హోమియోపతి ఔషధాల ఉత్పత్తిదారులు మరియు పంపిణీదారులలో భారతదేశం ముందన్నదని అన్నారు. వైద్య శాస్త్రంలో తీయనైన, నొప్పి లేని వైద్యం హోమియోపతి వైద్యం అని అన్నారు.హోమియోపతి వైద్యులు డా. రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఏప్రిల్ 10, 1755న, హోమియోపతి పితామహులు మరియు వ్యవస్థాపకుడు, డాక్టర్ శామ్యూల్ హానెమాన్ జన్మించారని, ఆయన జయంతిని ప్రపంచ హోమియోపతి దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. హోమియోపతిపై అవగాహన కల్పించడమే ప్రపంచ హోమియోపతి దినోత్సవం లక్ష్యం అని తెలిపారు. ఇది శరీరం యొక్క సహజ వైద్యం ప్రక్రియలను లక్ష్యంగా చేసుకునే ప్రత్యామ్నాయ చికిత్స అని, రుమటాయిడ్ ఆర్థరైటిస్, అలర్జీలు, మైగ్రేన్లు, డిప్రెషన్, ప్రీమెన్‌స్ట్రల్ సిండ్రోమ్ మరియు క్రానిక్ ఫెటీగ్‌సిండ్రోమ్‌తో సహా అనేక పరిస్థితులకు హోమియోపతితో చికిత్స చేయవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా.నాగేంద్ర,డా.సిరాజ్, పద్మావతి, శ్రీలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

# దేవాదాయ అధికారులకు పురస్కారాలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మేడేపల్లి విజయరాజు ఆ శాఖలో పనిచేసే అధికారులకు ఉగాది పురస్కారాలు అందజేయడం సాంప్రదాయంగా తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆయనే డిప్యూటీ కమిషనర్‌తోపాటు జాయింట్ కమిషనర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ శాఖలో పనిచేస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కార్యనిర్వహణ అధికారులకు పురస్కారాలు అందజేశారు. గతంలో ఎప్పుడూ తమనిలా గుర్తించలేదని, జాయింట్ కమిషనర్ మేడేపల్లి విజయరాజు పుణ్యమాని ఈ అవకాశం దక్కిందని చెబుతున్నారు. అదే విధంగా తమకు ఈ కార్యక్రమం ద్వారా మంచి గుర్తింపు వచ్చిందని ఈఓలు వెల్లడించారు. దేవాదాయశాఖ కాకినాడ డిప్యూటీ కమిషన్ కార్యాలయం ధార్మిక భవన్ లో అంగరంగ వైభవంగా పురస్కారాల ప్రధానం జరిగింది. కాకినాడ, బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ ల అసిస్టెంట్ కమిషనర్లు పులి నారాయణమూర్తి, నాగమల్లేశ్వరరావు, తూర్పుగోదావరి డీఈఓ సోమరాజు, డిప్యూటీ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ లు నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యంల సమక్షంలో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్లు పల్లంరాజు, రామమోహనరావు, ఇన్స్పెక్టర్లు వడ్డీ పనీంద్ర కుమార్, బాబు, ఈవోలు వడ్డాది సత్తిబాబు, ఎం.మురళి వీరభద్రరావు, మాచిరాజు లక్ష్మీనారాయణ, సౌజన్య, సత్యవాణి, ఆర్.వి.చందన, చిట్టావజ్జల నాగ సుబ్రహ్మణ్య శ్రీనివాస్, తిరుమల రవితేజ, టీ.వీ. సూర్యనారాయణ, జొన్నాడ భీమశంకరం, పి.కే.లక్ష్మణరావు, కాళ్ళకూరి సుబ్రహ్మణ్యం, వడ్డి శ్రీనివాస్, చీమలకొండ వెంకటరమణమూర్తి తదితరులకు సత్కారాలు నిర్వహించారు. అనంతరం జాయింట్ కమిషనర్ విజయరాజును, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారాయణమూర్తిని ఈవోలు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుభాష్ సతీమణి స్టీల్ వెల్ పేటలో ఇంటింట ప్రచారం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం రెండో వార్డు కౌన్సిలర్ మీనా ప్రియాంక ఆధ్వర్యంలో తెలుగుదేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సతీమణి లక్ష్మీ సునీత పాల్గొని గడపగడపకు వెళ్లి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీనా ప్రియాంక మాట్లాడుతూ దళితులు ఎల్లప్పుడూ చంద్రబాబు వెంటే ఉంటారని, రెండోవార్డ్‌లో కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ కు అత్యధిక మెజార్టీ ఓట్లు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారా యణ, తెలుగుదేశం మహిళా కార్యకర్తలు బళ్ళ లక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి తదితర జనసేన, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాభిమానమే - వైయస్సార్ పార్టీ విజయం



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజా సంక్షేమ అభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అయినవి ప్రజా అభిమానమే వైయస్సార్ పార్టీ విజయానికి నాంది అని పర్వత జానకి వరుపుల వెంకటలక్ష్మి అన్నారు. పల్లపు చామ వారంలో ఇంటింటా వైఎస్ఆర్ పార్టీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని మహిళలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్వత సెంటిమెంటు పి.చామవారం గ్రామం.ముందుగా ఇదే గ్రామం సెంటిమెంట్ గా పర్వత జానకి, వరుపుల వెంకటలక్ష్మి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి వారికి ఘన స్వాగతంపలికారు.జానకివెంకటలక్ష్మిలప్రచారంలో మహిళలు, కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే, ఎంపీల రోడ్‌షోను జయప్రదం చెయ్యండి -మాజీ ఎంపీ సోడే రామయ్య



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూటమి అభ్యర్థులు మిరియాల శిరీష కొత్తపల్లి గీత గార్ల పర్యటన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఉండనుందని ఈ రోడ్ షో లో ఉమ్మడి పార్టీలు అయిన టీడీపీ జనసేన బీజేపీ పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు సోడే రామయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ రోజు జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన సహాయ కార్యదర్శి, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు అధ్యక్షతన కూటమి నాయకుల కార్యకర్తల సమావేశం టేకులబోరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఉమ్మడి పార్టీలు గ్రామల్లో ప్రచారాన్ని ఉధృతం చేయాలని కూనవరం సినిమా హాలులో 2 గంటలు జరిగే సభని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు బరపాటి ప్రకాష్ రావు ఇంటి భాస్కర రావు గడేసుల రంజిత్ నోముల సత్యనారాయణ రాము షరీఫ్ గీగా రామారావు బీజేపీ నాయకులు పాయం వెంకయ్య నోముల రామారావు సత్యనారాయణ కరక పవన్ లక్ష్మణ్ రావు భూపేశ్ చంద్రయ్య లంబు వాసు జనసేన నాయకులు వైస్ సర్పంచ్ హేమంత్ దాసరి నరేంద్ర భద్రి సాంబశివ రావు పాల్గొన్నారు.

## తులా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** జగ్గంపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు, రాజవేణి, కృష్ణవేణి,నాగేశ్వర థియేటర్స్ అధినేత లు తులారామారావు, తులా లక్ష్మణరావు, తులా నరసింహారావు, తులా శ్రీనివాసరావు తల్లి తులా రాజ వేణి ఇటీవలే మరణించడంతో బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వారి కుటుంబాన్ని పరామర్శించి తులా రాజవేణి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుమారులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, అన్నవరం దేవస్థానం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతు చూపు ఆకాశం వైపు

### -మిర్చిరేటు నేల చూపు..



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** కాయకష్టం చేసి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి,వ్యవసాయం చేస్తే తీరా పంటచేతికందే సమయంలో రేటు నేల చూపులు చూస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దళారుల రాజ్యంలో రైతులు నలిగిపోతున్నారనిరైతులు అసహనం వ్యక్తం చేశారు.భూముల కౌళ్ల విపరీతంగా పెరిగిన నేపధ్యంలో వ్యవసాయ రైతు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు రైతులకు మార్కెటింగ్ వ్యాల్యూ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దళారుల వ్యవస్థ నిర్వీర్యం చేసే రైతులకు మంచి రోజులు వస్తాయని,వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ స్థాయిలో దృష్టి సారించాలని రైతులు సూచిస్తున్నారు.

## కొత్తపల్లిలో కమెడియన్ హైపర్ ఆది సుడిగాలి పర్యటన



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ జనసేన తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో పిఠాపురం నియోజకవర్గంలో సినీ తారలతో రాజకీయం రోజురోజుకు హీటెక్కుతుంది. జబర్దస్త్ కమెడియన్ ఆది జనసేన తరఫున ఎన్నికల ప్రచారం చేసేముందు ఎండపల్లి జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం అక్కడ నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తరఫున కొత్తపల్లి మండలం ఎండపల్లి గ్రామంలో ఎన్నికలు ప్రచారం జబర్దస్త్ కమెడియన్ ఆది ప్రారంభించారు. ఆదికి అడుగడుగునా మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా జనసేన అభ్యర్థి పవన్ కళ్యాణ్ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మహిళలను కమెడియన్ ఆది కోరారు.

# ఈవీఎంలు, వివి ప్యాడ్లపై పూర్తిస్థాయి శిక్షణ

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :**త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు, వివి ప్యాడ్లపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారంస్థానికసబ్‌కలెక్టర్‌కార్యాలయంలో రంపచోడవరం అసెంబ్లీ మాస్టర్ ట్రైనర్స్‌తో రిటర్నింగ్ అధికారి ఈవీఎంలు, వివి పేడ్లపై అవగాహన శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో399పోలింగ్ కేంద్రాలు, 59మంది సెక్టార్ అధికారులు, 73మంది రూట్ అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు.399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించినపిఓలకు, ఏపీవోలకు ఇక్కడ శిక్షణ తీసుకున్న అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పూర్తిస్థాయిలో వివరంగా శిక్షణ ఇవ్వాలని మాస్టర్ ట్రైనర్లను ఆయన తెలియజేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో పిఓలు, ఏపీవోలు ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం ఎన్నికల సరళిపై హ్యాండ్ బుక్ పక్కాగా పాటించాలని ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీన రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, వై రామవరం మండలాలకు, ఈనెల13నగంగవరం, దేవీపట్నం, అడ్డతీగల మండలాలకు రంపచోడవరంలెనోరాఇంజనీరింగ్‌కాలేజీలో అదేవిధంగా





ఈనెల 15నచింతూరు,విఆర్‌పురం,కూనవరం, ఏటపాక మండలాలకు చింతూరు గిరిజన సంక్షేమశాఖ బాలురు పాఠశాలలో ఈవీఎంలు, వివి ప్యాడ్ లపై ప్రతీరోజు ఉదయం 10 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకూ పిఓ లకు, ఏపీఓలకు నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్స్ ద్వారా పూర్తిస్థాయిలో అర్థమయ్యే రీతిలో మొత్తం702 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణకు వచ్చినపిఓలకు, ఏపీఓలకు త్రాగునీరు, భోజన సదుపాయం శిక్షణ ఏర్పాటు చేయు రూములలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పోలింగ్ జరుగు సమయంలో గంట గంటకు అధికారులకు పోలింగ్ శాతం తెలియజేయాలన్నారు.ఎక్కడైనాఎన్నికల సమయంలో ఈవీఎం లు, వివి ప్యాడ్లు మొరాయిస్తే వెంటనే సంబంధిత రూట్ అధికారులకు తెలియజేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్‌కుఏమైనాసమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్లు జి.వీరభద్రరావు, ఎ.సత్యనారాయణ, చైతన్య,విశ్వనాథం,శివ, శ్రీధర్, సుబ్బారావు, స్వామి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు

## తీపర్రు విద్యార్థి అఖిలేష్‌కు గురుకులంలో సీటు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఇటీవలే విడుదల అయిన గురుకుల పాఠశాల ఫలితాలలో,పెరవలి మండలం తీపర్రు పాఠశాల నెంబర్ వన్ లో నాల్గవ తరగతి చదువుతున్న చిరంజీవి కోడూరి అఖిలేష్ కి గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. ఈ సందర్భంగా ఏప్రిల్ 10వ తేదీ బుధవారం తీపర్రు జరిగిన సమావేశంలో అఖిలేష్ ని పెరవలి మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓలు బాల సుబ్రమణ్య స్వరూప్,షేక్ నూర్జహాన్‌లు అభినందించారు. విద్యార్థి సాధించిన సీటు పెరవలి మండలానికి గర్వకారణం అని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి చాముండేశ్వరిని,సహోపాధ్యాయులు రవి కుమార్ని,అభినందించారు.విద్యార్థి అఖిలేష్‌కు ప్రత్యేకంగా కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులుశ్రీమతి.లక్ష్మి కుమారి,దుర్గలను ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థి తల్లిదండ్రులైనచంద్రశేఖర్,గాయత్రిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ప్రధానోపాధ్యాయులు భాస్కర రెడ్డి ,గ్రామ పెద్దలు మరియు మండలంలోని ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనిచిరంజీవి అఖిలేష్‌కు అభినందనలు, ఆశీస్సులు అందించారు.

## వడగాల్పులు పెరిగే అవకాశం

### -తహాశీల్ధార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వడగాల్పులు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని విపత్తుల నిర్వాహణ సంస్థహెచ్చరికాలు జారీ చేసిన నేపధ్యంలో వరరామచంద్రాపురం, తహాశీల్ధార్ &ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్, మండల ప్రజలకు సూచనలు జారీచేశారు. బుధవారం,ఆయన మాట్లాడుతూ ఎండతీవ్రతతో పాటు,వడగాల్పులు వీచే అవకాశంఉందని,తప్పని పరిస్థితుల్లోబయటకు రావాలి తప్ప,ప్రతీదానికి బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు.వీలైనంత వరకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఉదయం 11 గంటల నుండి,సాయంత్రం4 గంటల వరకు ఎండలో చిన్న పిల్లలను తీసుకొని బయటకు రావద్దని,ఆయన సూచించారు.తలకు టోపీధరించాలి.లేదాకండువాధరించాలని సూచించారు. ఎక్కువగా మంచినీళ్లు, మజ్జిక, గ్లూకోజ్, నిమ్మరసం,కొబ్బరినీళ్లు,పుచ్చకాయ ముక్కలు,కర్బుజా జ్యూస్, ఓ.ఆర్.ఎస్,నీళ్లు త్రాగాలని కోరారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్వో సమావేశం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు ఆర్డీవో పెద్దాపురం భారత ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం తుది ప్రచురణ మరియు తొలగింపు /చేర్పులు / సవరణాల గురించి మరియు 2024కి సాధారణ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత లకు సంబందించిన అంశము ల పై చర్చించడం కొరకు ప్రతి మంగళవారం అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిదులతో సమావేశం నిర్వహించు లో భాగంగా, మంగళవారం కార్యాలయం, నందు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆర్వో తెలుపుతూ ఫార్మ్ 6, 457, ఫార్మ్ 7, 52, మరియు ఫార్మ్ 8, 98 దరఖాస్తులు వచ్చినవి అని తెలియజేశారు..

గత వారంలో వచ్చిన చేర్పులు/తొలగింపులు/దిద్దుబాట్లు ఫారమ్ 9, 10, 11, 11ఎ మరియు 11బి లకు సంబందించిన దరఖాస్తులు జాబితా మరియు క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల (ఫారమ్-6 లకు సంబందించిన క్లెయిమ్‌లు వెంటనే ఆన్‌లైన్ చేసి వాటి పై చర్య తీసుకోవాలని ఏఈఆర్వో మరియు సూపర్‌వైజర్ లను ఆదేశించారు. తుది ప్రచురణ మరియు తొలగింపు /చేర్పులు / సవరణాల గురించి మరియు 2024కి సాధారణ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధత లకు సంబందించిన అంశము ల ప్రక్రియ మరియు ఎంసిసి నియమావళి మరియు తీసుకోవలసిన చర్యలను సంబందించి రాజకీయ పార్టీ ప్రతినిదులకు తెలియజేసారు. వారి యొక్క సలహాలు సూచనలు తీసుకోవటం జరిగినది.

## ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరిస్తాం - చిన రాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండల స్థాయి బీసీ సమావేశం (జయహో బీసీ) కార్యక్రమం మండల పార్టీ ప్రెసిడెంట్ కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), క్లస్టర్ ఇంఛార్జీ ఎలిసెట్టి చిన నారాయణ (నాని) అధ్వర్యంలో పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయడం జరుగుతుందని, పెన్షన్ ను నెలకు రూ.4 వేలకు పెంచుతామని తెలిపారు. ఆర్థికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధించడం జరుగుతుందని, జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామన్నారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేయడం, రూ.5000 కోట్లతో ఆదరణ పరికరాలను అందించడం, మండల,నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చినరాజప్ప తెలిపారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు.సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడడం, బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు.వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందనీ,అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రి వెంకటరమణ. గోలి దొరబాబు. గుమ్మల్ల రామకృష్ణ.చీకట్ల వెంకటేష్, పెంకె వెంకటేష్, గుత్తుల సూర్యావతి, బొందల రామలక్ష్మి, కొండపల్లి నాగభూషణం, ఆదిన వెంకటరమణ ,బీసీ నాయకులు తెలుగుదేశం , జనసేన , బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దాపురం పట్టణంలో 25వ వార్డులో టిడిపిలోకి భారీ చేరికలు

### -పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణం 25వ వార్డు నాగంపేట వీధి నందు చేరికలు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ మెకానిక్ (50 మంది), తాపీ వర్క్స్(50 మంది) తెలుగుదేశం పార్టీలో జాయిన్ కావడం జరిగింది. పార్టీలో చేరిన వారికి లిపెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ & తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ 85 శాతం హామీలను తుంగలో తొక్కిన జగన్ సర్కార్ 8 లక్షల కోట్లు దోచుకున్న జగన్ ముఠా అని పేర్కొన్నారు. దోపిడీ దారులను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సంసిద్ధులు కావాలని సూచించారు. హామీలను అడ్డుపెట్టుకుని అధికారం చేపట్టిన జగన్ సర్కార్ అయిదేళ్లు పూర్తికావస్తున్నా వాటిపై దృష్టి సారించక 85 శాతం హామీలను తుంగలో తొక్కారని పెద్దాపురం నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన, బిజేపి ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు.మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న జగన్ ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని ప్రశించారు.కరెంటు చార్జీలు తగ్గిస్తామని ఇచ్చిన హామీ అటుంచితే 9 సార్లు చార్జీలు పెంచి ప్రజలకు షాక్ కొట్టేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ తెదేపా అధ్యక్షులు రంధి సత్యనారాయణ మరియు యువ నాయకులు నిమ్మకాయల రంగనాగ్ గుమ్మల రామకృష్ణ కర్రి వెంకటరమణ గోలి దొరబాబు తూతికి రాజు కొల్లు రాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, జనసేన నాయకులు, బిజేపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో వైసిపి - హెలికాప్టర్లో జనసేన

### -పిఠాపురం కూటమిలో ఏం జరుగుతుందో తెలియక క్యాడర్లో అయోమయం
### -వెరైటీ ప్రచారంతో జనసేనను అయోమయంలో పడేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ
### -తమను క్షేత్రస్థాయిలో నడిపించే నాయకుడికై జనసైనికుల ఎదురు చూపులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అందరి చూపు పిఠాపురం నియోజకవర్గం పైనే ఉంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పిఠాపురంలో జనసేన పార్టీ బలంగా ఉందనుకుంటే క్షేత్రస్థాయిలో దానికి పూర్తిగా విభిన్నమైన పరిస్థితిలు కనిపిస్తున్నాయి. పిఠాపురంలో జనసేన పార్టీ పూర్తిగా తెలుగుదేశం పార్టీ పైనే ఆధారపడి ఎన్నికలకు వెళుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. పిఠాపురం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా వంగా గీత విశ్వనాథ్ ఉన్నారు. వంగ గీత ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారంలో బిజీ బిజీ గా ఉన్నారనడంలో సందేహం లేదు. ఒకపక్క వైఎస్ఆర్సిపి ప్రచారంలో మొదటి వరుసలో ఉంటే... పిఠాపురం జనసేన పార్టీలో అసలు ఏం జరుగుతుందో తెలియక జనసేన నాయకులు, జనసైనికులు అయోమయానికి గురవుతూ తలలు పట్టుకుంటున్నారు. బిజెపి, టిడిపి, జనసేన పొత్తులో భాగంగా... కూటమి తరపున టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రచారం చేస్తున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే వర్మ చేస్తున్న ప్రచారం జనసేన నాయకులకు కాస్త వింతగాను, వెరైటీగానూ విచిత్రంగాను కనిపిస్తుందట. పిఠాపురం జనసేనకు అంతా నేనేనంటూ ఆయన వ్యవహరిస్తున్నారని, నేరుగా జనసేనకు ఓటు వేయండి అనకుండా... టిడిపి బలపరిచిన పవన్ కళ్యాణ్ కి ఓటు వేయాలంటూ ఆయన ప్రచారం చేసుకుంటూ వెళ్తున్నారని, ఇంతకు పిఠాపురం నియోజకవర్గంలో జనసేనకు బలం ఉన్నట్టా లేనట్టా అంటూ లోలోన మదన పోతున్నారట. పిఠాపురం నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గ ఓట్లు అధికంగా ఉన్నాయి. ప్రస్తుతం పిఠాపురంలో జనసేన పరిస్థితి విచిత్రంగా మారింది. తాము ఎవరికి వారే వెళ్లి ప్రచారం చేయాలా...? లేకపోతే తమను క్షేత్రస్థాయిలో నడిపించే నాయకుడు ఎవరినైనా నియమిస్తారా...? లేదా వర్మ ప్రచారం చేస్తున్నట్టుగానే తాము ఆయన వెంట నడవాలా అంటూ చర్చించుకుంటున్నారట. అధినేత పోటీ చేస్తున్న పిఠాపురం లాంటి చోట జనసేన పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని, ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ తమను పట్టించుకోవడంలేదని, నియోజకవర్గ ఇన్చార్జిని మార్పు చేసి క్షేత్రస్థాయిలో జనసేన క్యాడర్ను సిద్ధం చేసి ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురం నియోజవర్గంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టకపోతే ఎన్నికల్లో భారీ నష్టం తప్పదు అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## పంట ఉత్పాదకతను పెంపొందించడానికి రైతుల కృషి స్ఫూర్తిదాయకం



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సమీకృత పంట నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా పంట ఉత్పాదకతను పెంపొందించడానికి రైతుల కృషి స్ఫూర్తిదాయకం అని జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత అభినందించారు.బుధవారము రాత్రి కలెక్టర్ ఛాంబర్‌లో ప్రకృతి వ్యవసాయ రంగంలో ప్రయోగం చేసి, గుర్తింపు పొందిన రైతులు కలెక్టర్ ను కలిసి వారు చేసిన ప్రయోజిత సాగు వివరాలు తెలియ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి ఆచరణీయమైన మరియు ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి క్షేత్రంలో ఉన్న వ్యవసాయ పర్యావరణ కారకాలను అధ్యయనం చేయడానికి ఇటువంటి ప్రయోగ విధానం స్వాగతీయం అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త అయిన నేను వరిలో నూతన వంగడాల ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. రైతులు ప్రయోగాత్మకంగా చేపట్టిన సాగు పద్ధతులను విశ్లేషించడానికి రైతులకు అధికారం ఇవ్వడానికి పొలంబడి కార్యక్రమం నిర్వహించబడిందని, క్రమంలో శాస్త్ర వేత్తల సహకారం అందించి రైతులకు భరోసా కల్పించినట్లు అధికారులూ వివరించారు.ఇందులో ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్‌మెంట్, ఇంటిగ్రేటెడ్ కలుపు నిర్వహణ వాటర్ మేనేజ్‌మెంట్ మరియు ఫార్మ్ మెకనైజేషన్ దాని ప్రధాన పదార్థాలుగా ఉన్నాయన్నారు. పురుగుమందులు లేని ధృవీకృత ఉత్పత్తులను అందించడం ద్వారా రైతులకి అధిక ఆదాయం తో పాటు వినియోగదారులకి ఆర్గానిక్ ఆహార పదార్థాలు అందించడం జరిగిందన్నారు.ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సహకారంతో వ్యవసాయ శాఖ మంచి వ్యవసాయ పద్ధతులపై సామర్థ్య నిర్మాణ శిక్షణలను నిర్వహించిందని రైతులు వివరించారు. ఫార్మర్స్ వ్యవసాయ పద్ధతులు టెక్నికల్ కోఆపరేషన్ ప్రోగ్రామ్ కిందఅంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ కోసం ధృవీకరణ సంస్థగా పని చేస్తోందన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం పొడగట్లపల్లికి చెందిన బడే రవి కుమార్, రామ సత్యవేణి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## భజన సభ్యులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు..



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** వడ్లమూరు గ్రామములో స్థానిక మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయము వద్ద ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన పురస్కరించుకుని గోరింట గ్రామానికి చెందిన శ్రీ శివరామ బాల భక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ విజయ దుర్గ అమ్మవారి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత కలదని గతంలో ఇదే స్థానంలో అమ్మవారి ఆలయం ఉండటంతో పాటు ఆలయం పక్కనే పెద్ద రావి చెట్టు ఉండేదని గత వర్షాకాలంలో గాలివానకే రావి చెట్టు ఒరిగి ఆలయం పై పడటంతో ఆలయం పూర్తిగా పాడవడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పరిసర గ్రామ ప్రజలు సహకారంతో అదే స్థానంలో అమ్మవారి ఆలయం పునర్మాణం అత్యంత వేగంగా నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. దీనిలో భాగంగా హిందూ సాంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత గల ఉగాది పర్వదినాన ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భజన సమాజం సభ్యులు పచ్చిపాల ప్రసాదరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సమాజం సభ్యులను ఆహ్వానించి సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు భజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జనజాతరను తలపించాలి

### -జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్:** ఈ నెల 12తారీకున వరరామచంద్రాపురంలో జనజాతరను తలపించే విధంగా ఎన్.డి.ఏ. పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి, కొత్తపల్లి గీత,రోడ్డు షో ఉండాలని,జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, స్పష్టంచేశారు.బుధవారం మండల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేనంత విధంగా ప్రజలు తరలి వచ్చి స్వాగతం పలికాలని మండల ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఉమ్మడి అభ్యర్థి భారతీయ జనతాపార్టీ ఉమ్మడి అభ్యర్థికొత్తపల్లి గీత,ప్రచారం కోసం,వస్తున్నారని. ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ, బి.జె.పి.పార్టీ, ఉమ్మడి అభ్యర్థి కొత్తపల్లి గీత,విజయాన్ని ఆకాంక్షిస్తూ రోడ్డుషో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,జిల్లా నాయకులు సవలం రాజేంద్రప్రసాద్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురుహూతిక కల్చరల్ వారిచే కవి సమ్మేళనం



**పిఠాపురం,మేజర్‌న్యూస్:**పిఠాపురంస్థానికవిద్యా నందగ్రంథాలయము నందు పురుహూతిక కల్చరల్ అసోసియేషన్ పిఠాపురం వారిచే కవిసమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈసమ్మేళనానికి అధ్యక్షులుగా కెవిఎస్ఎస్ ప్రసాద్ నిర్వహించగా సుమారు 15 మంది కవులు పాల్గొని తమ కవితలనుపలు అంశములపై వినిపించడం జరిగినది. తదుపరి వివిధ రంగాలలో నిష్ణాతులైన 15 మంది ప్రముఖులకు ఉగాది విశిష్ట పురస్కారాలతో సత్కరించడం జరిగినది .ఈ సందర్భంగా పురుహూతికా కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ...నేటితరానికిమనసంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలని ఉద్దేశంతో 2022ల పూరుహూతిగా కల్చరల్ అసోసియేషన్ ప్రారంభించడం జరిగిందని ఈ సంస్థ ద్వారా మూడు సంవత్సరాల నుండి కవి సమ్మేళనాలు ఉగాది పరిష్కారాలు అందించడం జరుగుతుందని ఇప్పటివరకు 100 మంది వరకు విశేష ప్రతిభ కనబరిచిన కవులను సామాజిక సేవా కార్యకర్తలను కళలలో పేరుగాంచిన ప్రముఖులతో కలిపి సుమారు వందమందికి పైగా ఉగాది పురస్కారాలతో సత్కరించడం జరిగినదిని .భాషా సాహిత్యం పై మక్కువ అవగాహన కలగాలంటే కవి సమ్మేళనాలు నిర్వహించాలని వాటి ద్వారా భాషపై పట్టు సాధించగలరని తెలియజేశారు.కవులు15మంది భిన్నమైన అభిప్రాయాలతో భిన్నమైన కవితలను చదివి ప్రేక్షకులను అలరించారు. ఈ కవి సమ్మేళనంలో శ్రీ వారణాసి కామేశ్వర శర్మ ,తటవర్తి సుబ్బారావు ,వాసుదేవరావు ,బండి రాజ్ కుమార్, కే అప్పారావు,కే ప్రమీల,బులిప్రసాద్,మేకమేమన్మధరావు , తదితరులు పాల్గొని తమ కవితలు వినిపించిరి తర్వాత15 మంది ప్రముఖులకు ఉగాది పురస్కారాలతో సత్కరించడం జరిగినది ఈ ఆత్మీయ సమ్మేళనంలో వరద వీరభద్ర రావు, కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్, వెన్నపూ చక్రధర్, తోట నాగేంద్ర ప్రసాద్, భజన గురువులు ఈ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

తూర్పుగోదావరి

గురువారం

11 ఏప్రిల్ 2024



## మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ అనంత బాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండలంలోని కిండ్ర రింగ్ రోడ్ లోని తాళ్లపాలెం వరకు రోడ్ షోలో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం సాయంత్రం వై జంక్షన్ నెల్లి మెట్ల కాలనీ, లబ్బర్తి, లాగరాయి, కిండ్ర, కొత్త కిండ్ర, తాళ్లపాలెం వరకు రోడ్ షో స్థానిక నేతలతో కలిసి జగనన్న ప్రభుత్వంలో ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి వివరించారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని రంపచోడవరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజ రాణిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ అనంత బాబు కోరారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు లక్షల పార్థివ శివలింగాలు సామూహిక తయారీకి శ్రీకారం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** స్థానిక ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం వారి నేతృత్వంలో అనపర్తి శ్రీ వాసవి ఆదర్శ వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు పార్థివ శివలింగాల తయారీకి శ్రీకారం చుట్టారు. తొలుత గణపతి పూజతో ప్రారంభించి భక్తులచే సామూహికంగా అభ్యులతో శివలింగాలు చేయించుటకు 15 రోజుల వ్యవధిలో రెండు లక్షల శివలింగాలు తయారు చేయుటకు సంకల్పించారు. ఈ కార్యక్రమానికి అనపర్తి స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో శ్రీ వాసవి ఆదర్శ వనితా క్లబ్ ప్రతినిధి గ్రంధి సుజాత బృందం, నాగమణి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అఫిడవిట్ దాఖలు సక్రమంగా దాఖలు పర్చాలి

- ఎన్నికల ప్రచారం, సమావేశాల్లో బాలలను ఉపయోగించరాదు
- నామినేషన్ల ఉదయం 11 నుంచి మ.3 వరకు స్వీకరణ ఉంటుంది
- ఓటు హక్కు కోసం పెండింగు ఫారాలు పూర్తి స్థాయిలో పరిష్కారము చెయ్యడం జరుగుతుంది
- పివో, ఏపివోలకి ఏప్రిల్ 15న తొలి శిక్షణ కార్యక్రమం
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నామినేషన్ల ప్రక్రియలో నామినేషన్ల పత్రాలు, అఫిడవిట్ దాఖలు చెసే విధానంలో అభ్యర్థులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డా.కె.మాధవీలత స్పష్టంచేశారు.బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు కోసం దాఖలు చేసిన ఫారాలను నిర్ణీత వ్యవధిలో పరిష్కారము చేయటం జరుగుతుందనీ తెలిపారు.ఎన్నికల ప్రచారంలో మార్గదర్శకాలు ఉల్లంఘించిన వారిపై రిటర్నింగ్ అధికారులు ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో తగిన విచారణ జరిపి, చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం, జీత భత్యాలు తీసుకునే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం, ఎఫ్ ఐ ఆర్ లని నమోదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. ఉల్లంఘన కు పాల్పడిన ఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసినట్లు మాధవీలత తెలియ చేశారు. ఆమేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా, వివిధ మాధ్యమాల్లో ప్రచురితమైన ప్రతికూల, ప్రసారం అవుతున్న కథనాలు విషయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై రిటర్నింగ్ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. వాలంటీర్లు రాజకీయ పార్టీల ప్రచార అంశాలకి సంబంధించిన విచారణ జరిపి, విధుల నుంచి తొలగించడం జరిగిందనీ తెలియ చేశారు.

రాజకీయ పార్టీలు, పోటిలో నిలిచే అభ్యర్థులు బాలలను ఎన్నికల ప్రచారంలో, కరపత్రాలు పంపిణీ, ర్యాలీలలో , ప్రచార సభల్లో వారీ సేవలు వినియోగిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ హెచ్చరించారు. ఏప్రియల్ 12న పార్లమెంటు కి చెందిన, ఏప్రియల్ 13న అసెంబ్లీ నియోజక వర్గాల కు చెందిన బ్యాలెట్ యూనిట్స్ తొలి ర్యాండమనైజేషన్ చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలిపారు. అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమనైజేషన్ చెయ్యడం జరుగుతుందనీ , అందుకు అనుగుణంగా సిద్దం కావాలని కోరారు. ఈరోజుకి ఆరోజు బ్యాలెట్ ఈ వి ఎమ్, అనుబంధ యూనిట్స్ ర్యాండమనైజేషన్ విధానంలో ఆయా నియోజక వర్గాల కు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఒకొక్క బ్యాలెట్ బాక్సు పెట్టాలో 10 ఈవీఎమ్ యూనిట్స్ ఉంటాయని, వాటినీ ర్యాండమనైజేషన్ చేసి ఒకొక్కదానిని ఒక్కో నియోజక వర్గానికి కేటాయించి వాటి వివరాలు నమోదు చేసి, రాజకీయ పార్టీల సమక్షంలో నిర్ధారణ చేసుకోవడం జరగనున్నట్లు తెలిపారు. ఫారం 6కు చెందిన 3494 , ఫారం7కి చెందిన 1747 ,ఫారం8కి చెందిన 6621 పెండింగులో ఉన్నట్లు వీటిని నిర్ణీత సమయంలోగా పరిష్కారం చేయనున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలిపారు.ఏప్రియల్ 14 వరకు కొత్తగా యువ ఓటర్లు ఓటరు నమోదు, ప్రస్తుత ఓటర్లు చిరునామా మార్పుకి అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు వాటినీ పూర్తి స్థాయిలో పరిష్కారము చేయనున్నట్లు తెలిపారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్, డిఆర్వో జి. నర్సింహులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ – ఎన్. రమేష్ ఏశ్యామ్ ,బిజెపి –జి.వెంకటరావు,సీపీయం – ఎస్ఎస్‌మూర్తీ, వైఎస్ఆర్ సీపీ–వైవిఎస్‌శ్యామల,కలక్టరేట్‌ఎన్నికలసిబ్బంది పాల్గొన్నారు.

## అధికారికంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్ వెల్లడి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఏప్రియల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీన ఉదయం 10.00 గంటలకు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎదురుగా గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహంనకు పూలమాలలు వేసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ కోరారు.

## ప్రజా సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపిస్తాయి...

### - పిఠాపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా గీత, ఎమ్మెల్యే దొరబాబు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి వంగా గీత, ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. పిఠాపురం పట్టణ పరిధిలోని 2, 3 వార్డులలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలను వివరించి పిఠాపురంలో వైసీపీని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగాఅభ్యర్థి గీతమాట్లాడుతూ...అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎంజగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలు పని చేసిందని, రాబోయే రోజుల్లో కూడా పని చేస్తూనే ఉంటుందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డిపాలన పట్ల రాష్ట్ర ప్రజల సంతోషంగా ఉన్నారని, ఏఇంటికి వెళ్లిన వారు చూపిస్తున్న ఆదరణ,వారి మాటలను బట్టి అర్థమవుతుందన్నారు. ఎవరు ఎన్ని ప్రచారాలు చేసినా పిఠాపురంలో గెలుపు తమదేనని, మరొకసారి సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నిష్పక్షపాతంగా వినియోగించాలి




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కునుప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్భయంగా వినియోగించాలని అర్ఐ భవాని అన్నారు. బుధవారం ఆత్రేయపురం గ్రామములో, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద స్వీప్ ఆక్టివిటీ చేసి ఓటర్లను చైతన్యవంతం చేశారు. కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు, లారీ డ్రైవర్లు, గ్రామ రెవెన్యూ అధికారి, మరియు ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సారాయి బట్టిపై పోలీస్ దాడులు, నిందితుడికి రిమాండ్

### -ఎస్సై వెంకయ్య



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని చీడి పాలెం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న సారాబట్టిపై పోలీసు దాడులు నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు రాజవొమ్మంగి సబ్ ఇన్స్పెక్టర్, జడ్డంగి ఇంచార్జ్ ఎస్సైఎస్ వెంకయ్య తెలిపారు. బుధవార ఉదయం 7-00 గం సమయంలో రాజవొమ్మంగి మండలం, గడు ఒకుర్తి పంచాయతికి చెందిన చీడి పాలెం గ్రామ శివారు అటవీ ప్రాంతం లో అక్రమముగా సారాయి బట్టి నిర్వహిస్తున్న చీడిపాలెం గ్రామవాశి పొలిరెడ్డి రాజబాబు అను వ్యక్తిని అదుపులోకి తీసుకొనిఅరెస్టు చేశామన్నారు. నిందితుడు రాజబాబువద్ద ఉన్న50 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, 05 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైవెంకయ్య తెలిపారు. నిందితున్ని రిమాండ్ నిమిత్తము అడ్డతీగల జేఎఫ్ సీఎం కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

## టిడిపిలోకి చేరిన కొత్తపల్లి సర్పంచ్ గవర భవాని నాగేశ్వరరావు





**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** యు.కొత్తపల్లి మండలం పార్టీ ఆధ్వర్యంలో కొత్తపల్లి వైసిపి సర్పంచ్ గవర భవాని నాగేశ్వరరావు, వారి మిత్రబృందం, మెంబర్స్ లక్ష్మి గౌరీ మరియు 50 మంది బుధవారం వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో బుధవారం జాయిన్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే వర్మ వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ వీరంతా వైఎస్ఆర్సిపి పార్టీలో జగన్మోహన్ రెడ్డి పంచాయతీలో నిధులను కూడా పక్కదారి మళ్లించి, కనీసం శానిటేషన్ చేయడానికి కూడా నిధులు లేకుండా చేసి, సర్పంచులు అందర్నీ కూడా అప్పులపాలు చేసి, ఈరోజు సర్పంచ్లు ఎవరికి కూడా విలువ లేకుండా చేసి గ్రామంలో ఒక చిన్న పని చేయాలంటే చేయలేని పరిస్థితుల్లో సర్పంచ్‌లందరికీ అగౌరవం కల్పించిన నాయకులు జగన్ మోహన్ రెడ్డి అని, ఇటువంటి నాయకుడి దగ్గర ఉండి కంటే పరిపాలన దక్షుడైన చంద్రబాబు దగ్గర పనిచేయడం కరెక్ట్ అని, గ్రామాల అభివృద్ధి చెందాలంటే ఈరోజు తెలుగుదేశం పార్టీలో రావడం జరిగిందన్నారు. దీంతో కొత్తపల్లి గ్రామం అంతా కూడా బలోపేతం అవుతుందని, పొత్తులో భాగంగా ఏదైతే జనసేన పవన్ కళ్యాణ్ కి సీట్ ఇచ్చారు మనం ఆయనని భారీ మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఎవరి కష్టం వచ్చినా నేను ముందుంటాననీ ఎవరు ఇబ్బంది పడవలసిన పనిలేదు మనందరం కలిసి పవన్ కళ్యాణ్ ని గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, గాది రాజబాబు, సురాడ రాజు, వేమగిరి రాంబాబు, దుల్ల సత్తిబాబు, కుక్కల రామకృష్ణ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతిష్యం ద్వారా బహుళ ప్రయోజనం

### - పండిత రాయప్రోలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జ్యోతిష్య శాస్త్రం ద్వారా మానవులు అనేక ప్రయోజనాలను పొందేందుకు ఎంతో అవకాశం ఉందని జ్యోతిష్య విజ్ఞాన ప్రతిష్టానం అధ్యక్షులు పండిత రాయప్రోలు ప్రసాద్ శర్మ అన్నారు. ఎన్.ఎఫ్.సి.ఎల్. విశ్రాంత అధికారి వారణాసి రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ నగర్ నాన్సీ స్ట్రీట్ (శ్యామ్ ఇన్స్టిట్యూట్ ఎదురుగా) ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శంకర జ్యోతిష్యాలయం ను చిరంజీవి వారణాసి సంహిత లాంచనంగా ప్రారంభించగా ముఖ్యఅతిథిగా రాయప్రోలు ప్రసాద్ శర్మ పాల్గొని ప్రసంగించారు. జ్యోతిష రంగంలో ఆరు దశాబ్దాలకు పైగా విశేష కృషి చేసిన స్వర్గీయ చెరుకుపల్లి లక్ష్మీ నరసింహశర్మ స్వీయ పర్యవేక్షణలో సుశిక్షితులైన వారణాసి రవికుమార్ నేడు జ్యోతిష్యాలయం ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. జ్యోతిష్యం ద్వారా మనకు రానున్న ఉపద్రవాలతోపాటు వాటి పరిహారాలను కూడా తెలుసుకొనేందుకు ఈ శాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. జ్యోతిష్యం పేరు చెప్పిన వెంటనే డాక్టర్ చెరుకుపల్లి అందరికీ గుర్తుకు వస్తారని అటువంటి వారి దగ్గర ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేయడమే కాక వ్యవహారికంగా జ్యోతిష్య రంగంలో ఎంఏ పట్టాను తెలుగు విశ్వవిద్యాలయం నుండి పొందిన రవికుమార్ ఈ రంగాభివృద్ధికి విశేష కృషి చేయాల్సిందిగా ఆశీర్వదించారు.

శ్రీ శంకర జ్యోతిష్యాలయ అధినేత వారణాసి రవికుమార్ మాట్లాడుతూ చెరుకుపల్లి వారి ఆశయాలకు అనుగుణంగా జ్యోతిష్య శాస్త్రాన్ని సమాజాభివృద్ధికి వినియోగించడమే కాక ఈ రంగంలో కొత్తగా వచ్చే వారికి నేర్పించే విధంగా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తామని ప్రకటించారు. జ్యోతిష రంగంలో డాక్టర్ చెరుకుపల్లి చూపించిన మార్గంలో పయనిస్తూ వారి ఆశయాలకు అంకితమై మరింతగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. శ్రీ శంకర జ్యోతిష్యాలయ సేవలను అందరూ వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసినవారు 9849188632 ఈ సెల్ నెంబర్ ద్వారా తమ జ్యోతిష సేవలు పొందవచ్చని వారణాసి రవికుమార్ వివరించారు.జ్యోతిష్య విజ్ఞాన ప్రతిష్టాన సంయుక్త కార్యదర్శి డాక్టర్ యాతగిరి పరశురాం మాట్లాడుతూ జ్యోతిష్య శాస్త్ర శిక్షణ తరగతులను నిర్వహించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అఖిల భారత జ్యోతిష్య సమాఖ్య రాజమండ్రి శాఖ అధ్యక్షులు డాక్టర్ పుసులూరి ఫణి శర్మ నేతృత్వంలో పరీక్షా కార్యక్రమాలను నిర్వహిస్తే శాస్త్ర అధ్యయన చేస్తున్న వారికి మరింతగా ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు.వడ్లమాని సుబ్రహ్మణ్యం, ఆంధ్రాబ్యాంక్ కృష్ణమాచార్యులు, భాగవతుల వేణునాదం, డి.బాపన్న శాస్త్రి, తిరుమంగళం కృష్ణమాచారి, డాక్టర్ కళామూర్తి, ఆర్కే సాయి, పి.ఎస్.ఎస్.ప్రకాశరావు, వి.రామం,భానుప్రకాష్,ఏ.సుబ్రహ్మణ్య శాస్త్రి, బులుసు ప్రభాకర్ శర్మ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## నామినేషన్లు దాఖలు విషయంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది

- ఎన్నికల విధుల్లో సిబ్బంది ద్వారా ఫారం 12 స్వీకరణ
- రూరల్ నియోజక వర్గ ఆర్వో కార్యాలయం ప్రత్యేక ఏర్పాట్లు
- ఏప్రియల్ 22 వ తేదీ వరకు స్వీకరణ
- జేసి రూరల్ ఆర్వో తేజ్ భరత్



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్ :** బుధవారం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం, రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలక్టర్ ఎన్.తేజ్ భరత్ జేసి ఛాంబర్‌లోరాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సాధారణ ఎన్నికలు–2024కి సంబంధించి నామినేషన్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించడం, ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సంబంధించిన వివరాలపై అధికారులకి సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా, రాజమండ్రిరూరల్‌నియోజకవర్గ ఆర్వోజెసి ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ రాజీకీయ ప్రతినిధులకు నామినేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. నామినేషన్ రోజున నామినేషన్ వేసే అభ్యర్థి తో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియ మీద ఎటువంటి సందేహాలు వున్నచో జెసి ఛాంబర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు సహాయం తీసుకోవాల్సిందిగా, నమూనా నామినేషన్ల పరిశీలన చేయవలసినదిగా తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియను సరైన విధముగా పాటిస్తున్నారో లేదో తెల్సుకోవ డానికి ప్రతినిధులకు చెక్‌లిస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేశారు. కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది అని తెలియ చేశారు. అభ్యర్థి, ప్రతిపదన చేసిన వ్యక్తి, మరో ముగ్గురు మాత్రమే ఆర్వో గదిలోకి అనుమతించడం జరుగుతుందనీ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు – 2024లో భాగంగా ఇతర పోలింగ్ అధికారి (ఓపీఓ) మరియు మైక్రో అబ్జర్వర్‌గా తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేయడానికి రాజమహేంద్రవరం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఫారం 12 సేకరణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలిపారు. . కాబట్టి, 51–రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన ఇతర పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ ఫారం 12దరఖాస్తుతో పాటు వారికి జారీ చేసిన డ్యూటీ ఆర్డర్ కాపీతో పాటు ఓటరు గుర్తింపు కార్డు కాపీ, ఆర్డర్ కాపీ మరియు ఆధార్ కాపీని సమర్పించాల్సిఉంటుందనితెలిపారు. రాజమహేంద్ర వరం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేకరణ కేంద్రంలో ఏప్రియల్ 22 వ తేదీ సదరు వివరాలు నేరుగా అందచెయ్యాలని తేజ్ భరత్ తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి ఎన్‌వీబిఎన్‌ఆచారి,టీడీపీ జి. సత్యనారాయణ , సీపీఎం కె.రామకృష్ణ, వైసిపి చెల్లుబోయిన నరేన్, ఒంటెద్ది వి వి సత్యనారాయణ,రూరల్ తహశీల్దార్ వై.కె.వి.అప్పారావు, కడియం తహశీల్దర్ బి.రమాదేవి,ప్లానింగ్ అధికారి కోటయ్య,డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## పొట్టిలంక చెక్ పోస్ట్ ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పి

### -విధుల్లో సమయపాలన ఖచ్చితంగా పాటించాలి : కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** చెక్ పోస్టులు వద్ద విధులను నిర్వర్తించే వివిధ శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం కడియం మండలం పొట్టి లంక చెక్ పోస్ట్ ను ఎస్పి పి. జగదీష్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించడం లో చెక్ పోస్టులు వద్ద విధులను నిర్వర్తించే అధికారులు, సిబ్బంది జవాబుదారీ తనం కలిగి ఉండాలని పేర్కొన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించే క్రమంలో ప్రతి ఒక్క అంశం రికార్డు చెయ్యడం, రిజిస్టర్ లో ఆయా వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలనీ ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్, రెవిన్యూ, అటవీ శాఖ ఇతర శాఖల చెక్ పోస్ట్ లో బాధ్యతలు నిర్వహించే వారీ మధ్య సమన్వయం సాధించడం అత్యంత కీలకం అన్నారు. ఇప్పటి వరకు ఈ చెక్ పోస్ట్ వద్ద రూ. లక్ష 40 వేల రూపాయల సీజ్ చేసినట్లు చెక్ పోస్ట్ సిబ్బంది వివరాలు అందచేశారు.విధుల్లో సమయ పాలన ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి తనిఖీ వివరాలు తప్పని సరి వీడియో రికార్డింగ్ చెయ్యలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ తెలియ చేశారు. తనిఖీల సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలియ చేశారు. స్నేహ పూర్వక విధానంలో బాధ్యతలు చేపట్టాలన్నారు. అనంతరం చెక్ పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న మూడు షిఫ్ట్ ల సిబ్బంది హాజరు , రికార్డుల నిర్వహణ ను పరిశీలించి, తగిన సూచనలు చెయ్యడం జరిగింది.

## ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అవ్వడం గౌరవం.. మనందరికీ గర్వకారణం..

- సమన్వయంతో పని చేసి పూర్తీ స్థాయిలో విజయవంతం చేద్దాం
- ఎన్నికల విధుల్లో ఎటువంటి మినహాయింపు ఇవ్వడం సాధ్యం కాదు
- పోలింగ్ కేంద్రాలలో ప్రెసైడింగ్ అధికారి విధుల్లో చూపే చొరవ అత్యంత కీలకం
- అవసరమైతే మాస్టర్ ట్రైనర్ సేవలు అందచేయాలి
- కలెక్టర్. డీఈవో మాధవీలత

**రాజమహేంద్రవరం రూరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అసెంబ్లీ నియోజక మాస్టర్ ట్రైనర్ లు నిర్వర్తించే పాత్ర, భూమిక అత్యంత కీలకం అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత స్పష్టం చేశారు.

బుధవారం ఉదయం కలక్టరేట్‌లో ఏడు నియోజక వర్గాల “ఏ ఎల్ ఎమ్ టి”ల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో–కే. మాధవీలత మాట్లడుతూ, మాస్టర్ ట్రైనర్ లు అందచేసే సమగ్ర సమాచారం, దిశా నిర్దేశనం ద్వారా మాత్రమే ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్, సహయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సహాయక సిబ్బంది పనితీరు ఆధార పడుతుందని పేర్కొన్నారు. మీరు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల సమగ్రంగా ఆధ్యాయనం చేసుకొవడం, వాటినీ ఆచరణ సాధ్యం చెయ్యడంలోమీఅనుభవం అత్యంత ప్రాధాన్యతకలిగిఉందని తెలిపారుఎన్నికల్లో వినియోగించే ఈవిఎమ్, ఇతర అనుబంధ పోలింగు యూనిట్స్ పనితీరు,డిస్ట్రిబ్యూషన్ , పొలింగ్ అనంతరంరిసెప్షన్ కేంద్రంలో కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందనీ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న 7 అసెంబ్లీ నియోజక వర్గ మాస్టర్ ట్రైనర్‌లని ఒకే వేదికపై తీసుకుని రావడం ద్వారా ఒకరి అభిప్రాయాలు,అనుభవాలు పరస్పరం పంచుకునే వేదికగా జిల్లా స్థాయి ఏఎల్‌ఎమ్‌టిల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మాధవీలత తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం ప్రతీ ఒక్కరికీఒక జాతీయ భావాన్ని పెంపొందించే ఒక గొప్ప అవకాశంగా కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. గతంలో ఎన్నో ఎన్నికల సందర్భంలో వివిధ హోదాలలో పనిచేసిన మీ యొక్క అనుభవం జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత ఏర్పడిన అంశం అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ రూపొందించినపివో డైరీ,ఇతర అనుబంధ సర్క్యులర్స్ మరియు ముఖ్య మైన మార్గదర్శకాలు అందచేయడం జరిగిందనీ తెలియ చేశారు. ఈ వి ఎమ్, వివిప్యాట్ లు ఎటువంటి పరిస్థితుల్లో మార్పు చేయాలి, అందుకు అనుసరించాల్సిన విధానంపై, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల పై అవగాహన కల్పించడం జరిగింది. అదే సమయంలో పొలింగ్ ముందు రోజున, పొలింగ్ రోజున చెయ్యవలసిన పనులు పై కలెక్టర్ దిశా నిర్దేశనం చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కునే విధంగా పోస్టల్ బ్యాలెట్ ల కోసం ఫారం 12 ను పోస్టింగ్ ఉత్తర్వులతో జత చేసి పంపడం జరిగిందనీ మాధవీలత తెలియ చేశారు. ఎన్నికల విధుల్లో బాధ్యతలు నిర్వహించే ఉద్యోగులకు ఏప్రియల్ 15 న నిర్వహించే తొలి శిక్షణ కార్యక్రమం సందర్భంలో ఫేసిలిటేషన్ సెంటర్ నందు 10టేబుల్స్ ఏర్పాటు చేసి,ల్యాప్‌టాప్‌లతో పాటుగా డేటా ఎంట్రీ ఆపరేటర్ లని కేటాయించడం జరుగు తుందనీ తెలిపారు. వారి వద్దకు మీ డ్యూటీ ఉత్తర్వులు, ఫారం 12,ఎపిక్ కార్డు తీసుకుని వెళ్లి మీ ఓటు ని నిర్ధారణ చేసుకొవాలని తెలిపారు. మీ ఓటు నిర్ధారణ చెయ్యడం,సంభందిత పత్రాలు ఇవ్వటంలో అక్కడి సిబ్బంది మీకు పూర్తి స్థాయిలో సహకారం అందించనున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు వద్దఖాళీఫారం12 అందుబాటు లొ ఉంచామని, ఏవైనా తప్పులు దొర్లితే అక్కడికక్కడే సరిచేసే వెసులుబాటు ఉందని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సమాచారాన్ని అందచేశారు.